బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



కప్పలవారిపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సామాజికవర్గ వైసీపీ నాయకులకు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

టీడీపీలో చేరిన కప్పలవారిపాలెం వైసీపీ నాయకులు

బాపట్ల, మార్చి 15 : బాపట్ల మండలం అడవిగ్రామపంచాయతీ పరిధిలోని కప్పలవారిపాలెం గ్రామంలోని 28 వైసీపీ కుటుంబాలకు చెందిన వారు గ్రామ పెద్ద కప్పల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ చేరారు. వేగేశన నరేంద్రవర్మ వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామప్రజలకు తాగునీటి సమస్యను గుర్తించి నరేంద్రవర్మ ట్యాంకర్ల ద్వారా నిత్యం మినరల్‌వాటర్ సరఫరా చేయటం తమకెంతో మేలు కలిగిందని వెంకటరెడ్డి తెలిపారు. ఆయన మీద అభిమానంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కప్పల వెంకటరెడ్డితో పాటు ఇనుకుల అంజిరెడ్డి, మున్నంరామజోగి రెడ్డి, కప్పల పున్నారెడ్డి, కప్పాల నాగరాజురెడ్డి, పిట్టు బసివిరెడ్డి, కప్పల గోపిరెడ్డి, ఆట్ల శ్రీనివాసరెడ్డి, మారిన వెంకటేశ్వరరెడ్డి, కప్పల వెంకటేశ్వరరెడ్డి, ఇనుకుల అనంతరెడ్డి, ఇనుకుల మురళీకృష్ణారెడ్డి తదితరులు పార్టీలో చేరారు. అనంతరం నరేంద్రవర్మను ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేననాయకులు పాల్గొన్నారు.

మరుప్రోలువారిపాలెంలో...

బాపట్లరూరల్, మార్చి 15 : బాపట్లమండలం మరుప్రోలువారిపాలేనికి చెందిన వైసీపీ కార్యకర్తలు శుక్రవారం టీడీపీలోకి చేరారు. వీరికి టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పార్టీకండువాలను పార్టీలోకి స్వాగతం పలికారు. బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెంలోని 15మంది వైసీపీ కార్యకర్తలు కావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. టీడీపీ పార్టీలోకి చేరినవారిలో కోకి శ్రీనివాసరెడ్డి, మరుప్రోలు శ్రీనివాసరెడ్డి, ఆసోది పెద శ్రీనివాసరెడ్డి, ఆసోది శివన్నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

సాగు విస్తరణకు ప్రణాళికతో చర్యలు చేపట్టాలి : కలెక్టర్

బాపట్ల, మార్చి 15 : ఖరీఫ్ సీజన్‌లో పంటలసాగు విస్తరణకు అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధికి అధికారులందరు కలిసి పనిచేయాలని చెప్పారు. వేసవిలో ఖరీఫ్ పంటలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. 25మండలాలు 410ఆర్‌బికె స్థాయిలోను సమావేశాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం రబీసీజన్‌లో 2.95 లక్షల ఎకరాలలో పంటలు సాగుఅవుతున్నాయన్నారు. కోత దశకు వచ్చిన పంటలకు మద్దతుధర కల్పించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్‌శాఖ కింద జిల్లాలో 43గోదాములు నిర్మిస్తుండగా ప్రస్తుతం 23గోదాములు పూర్తి అయ్యాయన్నారు. ఈక్రాప్‌బుకింగ్ 98.91శాతం నమోదైందన్నారు. ఈకేవైసి ప్రక్రియ 95.56 శాతం నమోదుపై కలెక్టర్ ఆరా తీశారు. జెపంగులూరు, కొల్లూరు, రేపల్లె మండలాలలో ఈకేవైసీ ప్రక్రియ జాప్యంపై సదరు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ల కింద సాగు చేసిన పంటలకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేసిన రైతులను ఆదుకోవాలన్నారు. మిచౌంగ్‌తుఫాన్ సమయంలో రైతులకు నష్టం జరగకుండా వ్యవసాయ శాఖాధికారులు చేసిన సేవలను కొనియాడారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ, డిడి విజయనిర్మల, ఉద్యానవనశాఖ ఏడి జెన్నెమ్మ, ఏపిఎమ్‌ఐపి పీడీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

రూ.8.5 కోట్లతో ఇండోర్ విద్యుత్ ఉప కేంద్రం

● ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల, మార్చి 15 : పట్టణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు రూ.8.5 కోట్లతో 33/11కెవి సెమి ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. బాపట్ల తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న స్థలంలో దీని నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్లజిల్లా అయిన తర్వాత పెరిగిన విద్యుత్ వినియోగంను దృష్టిలో పెట్టుకొని సబ్ స్టేషన్ అవసరతను గుర్తించి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గువ్వల ఆంజనేయులు, ఏడిఈ బి.హరిప్రసాదరావు, ఏఈఈ పెరుగు శ్రీనివాసరావు, వైసీపీ పట్టణాధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, వెంకట్రావు పాల్గొన్నారు.



విద్యుత్ ఉపకేంద్రం శిలఫలాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి, విద్యుత్ అధికారులు.

లబ్ధిదారులకు చేయూత చెక్కు అందజేత

బాపట్ల,మార్చి 15 : వైఎస్సార్ చేయూత నాల్గవ విడత చెక్కులు బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బీవీనాథ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. బాపట్లలోని 3,136 మంది లబ్ధిదారులకు రూ.5.88 కోట్లు, మండలంలోని 4,562 మంది లబ్ధిదారులకు రూ.8.55 కోట్లు, కర్లపాలెం మండలంలోని 2,692 మంది లబ్ధిదారులకు రూ.5.05 కోట్లు, పిట్టలవానిపాలెం మండలంలోని 2,051 మంది లబ్ధిదారులకు రూ.3.85 కోట్ల చొప్పున నాలుగు సంవత్సరాలలో 12,441 మంది లబ్ధిదారులకు రూ.82.55 కోట్ల ఆర్థికసాయం అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రూత్ రాణి, మార్కెట్ యార్డు ఛైర్మన్ డి.సీతారామిరెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జోగి రాజా, ఇనపగోళ్ళ రంగారావు, షేక్ మీరాబి పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

బాపట్ల టౌన్, మార్చి 15 : పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు సీడీపీవో శైలజ అన్నారు. అప్పికట్ల సెక్టార్‌లో కొండుభొట్లవారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శుక్రవారం పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, కార్యకర్తలు, గర్భిణీ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

వైభవంగా శివకల్యాణ మహోత్సవం

బాపట్ల, మార్చి 15 : లోకకళ్యాణార్థం ధృతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సంస్థ అధ్యక్షుడు కళ్ళం హరినాధరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శివకల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీశైల దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా చీలురోడ్డు సెంటర్ నుంచి స్వామి, అమ్మవార్ల దివ్య రథశోభాయాత్ర నిర్వహించారు. టౌన్‌హాలు వరకు నిర్వహించిన ఈశోభాయాత్రలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. కొత్తబస్టాండ్, రామ్‌నగర్ దగ్గర నుంచి యాత్రలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ వ్యాఖ్యానం చేయగా పండితులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చాపల సుబ్రహ్మణ్యం, పిన్నిబోయన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

బొప్పూడి సభను విజయవంతం చేయాలి

చెరుకుపల్లి, మార్చి 15 : చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడిలో ఈనెల 17న టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి సభ జరుగుతుందని, విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌లు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పొలికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, నాయకులు ఉప్పాల సాంబశివరావు, దివి రాంబాబు, పిట్టు శ్రీనివాసరెడ్డి, ఎంఆర్‌కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి ప్రధాన భూమిక వహించాలి

● మాజీ మంత్రి ఆనందబాబు

వేమూరు, మార్చి 15 : తెలుగుదేశం పార్టీ విజయానికి వేమూరు నియోజకవర్గం ప్రధాన భూమిక వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకుడు చవ్వాకుల రాఘవరావు, బాపట్ల జిల్లా వైసీపీ సంయుక్త కార్యదర్శి యల్లమాటి సుధాకర్ తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షత వహించారు. ఆనందబాబు పార్టీలో చేరే వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో జగన్ పాలన వల్ల పరిస్థితులు దారుణంగా మారాయని ఆవేదన వ్యక్తపరిచారు. అన్ని రంగాల్లో రాష్ట్రం కునారిల్లిందని పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపించిన జగన్‌ను ఒక రాక్షస జాతికి చెందిన వాడిగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీపీ రాఘవరావు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఎంతో హేళనగా వ్యవహరించి మనస్థాపానికి గురి చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అందు వల్ల తాను తిరిగి టీడీపీలో చేరడానికి నిర్ణయించుకున్నానన్నారు. సుధాకర్ మాట్లాడుతూ వైసీపీలో చేరి జిల్లా స్థాయి పదవిని పొందినప్పటికి విలువలు లేని కాలాన్ని గడపాల్సి వచ్చిందని, అనేక సందర్భాల్లో మంత్రి నాగార్జున ద్వారా మనస్థాపానికి గురి కావాల్సి వచ్చిందన్నారు. పెరవలిపాలెం గ్రామానికి చెందిన రాఘవరావు ద్వారా మరో 15మంది, వరహాపురం గ్రామానికి చెందిన సుధాకర్ ద్వారా ఎల్లమాటి బసవయ్య, చావలికి చెందిన కుంచా హరినారాయణ, గోపాళం సాయికృష్ణ తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు దండే వెంకట సుబ్బారావు, పార్టీ నాయకులు గోగినేని కేశవరరావు, గొట్టిపాటి భానుగంగాధర్, తుమ్మల మదనమోహనరావు, వేమూరు మరళీకృష్ణ, ముల్పూరు మాణిక్యరావు, షేక్ హనీఫ్, బండారు సూరిబాబు, దొప్పల పూడి సుధాకర్, పలు గ్రామాలకు చెందిన టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



టీడీపీలో చేరిన వారితో మాజీ మంత్రి ఆనందబాబు

నేడు టీడీపీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 10గంటలకు నియోజకవర్గ స్థాయి పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు. నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ముస్లింలకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న నరేంద్రవర్మ తదితరులు

ఉపవాసదీక్షాపరులకు అల్లా ఆశీస్సులు ఉండాలి : వేగేశన

పిట్టలవానిపాలెం, మార్చి 15 : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు మాసాంతరం నిర్వహించే ఉపవాస దీక్షలకు సదా అల్లా ఆశీస్సులు ఉండాలని బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని చందోలుగ్రామపంచాయతీలో ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నాయకులు మహ్మద్ అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపవాస దీక్షా పరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి చందోలు గ్రామ, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి వేగేశన నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ మానవ సమాజంలో ముస్లింల ఐక్యత ప్రేమానురాగాలకు ప్రతీక నిలిచిన పెద్దపండుగ రంజాన్ పండుగ అన్నారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందులను వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఎండి అఫ్జల్, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు మహ్మద్ ఖాశీం, బాపట్ల పార్లమెంట్‌ప్రధాన కార్యదర్శి సయ్యద్ జునేద్, చందోలు గ్రామ టీడీపీ అధ్యక్షులు మహ్మద్‌రజాక్, పార్టీనాయకులు ఎమ్ఎస్ నియాజి, చందోలుగ్రామ టీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాం, షేక్.మీరా, షేక్.ఖాజా, గ్రామటీడీపీనాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

బాపట్ల టౌన్, మార్చి 15 : ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. రసాయనిక శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలతో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసినట్లు డీఈవీవో పి.యర్రయ్య తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు రసాయానిక, వాణిజ్యశాస్త్ర పరీక్షలకు జిల్లాలో 10,482 మందికిగాను 10,102 మంది విద్యార్థులు హాజరయ్యారు. జవాబుపత్రాల మూల్యాంకాన్ని ఈనెల 18వ తేదీ నుంచి విడతల వారిగా వివిధ సబ్జెక్టులలో నిర్వహించనున్నట్లు డీఈవీవో తెలిపారు.

అబ్దుల్ కలాంఫౌండేషన్ ద్వారా పేదలకు చేయూత

కర్లపాలెం,మార్చి15 : అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గ్రామఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ ఇందిరానగర్‌లోని పారిశుధ్య కార్మికులకు 10 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ గఫూర్, షేక్. ఖాదర్, వలి, అబ్దుల్ గఫూర్, షేక్. బహదూర్‌బాషా, సయ్యద్ సాహేల్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

బాపట్ల, మార్చి15 : మండలంలోని వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బధిరుల ఆశ్రమపాఠశాల, వివేకా విద్యాశ్రమంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కిండర్‌హిల్స్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 205 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయకుమార్, బి.అరుణ, నాయుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : రాము

రేపల్లె, మార్చి15 : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలిచి అనగాని గెలుపునకు కృషి చేయాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. నిజాంపట్నం మండలం గరువుపాలెం పంచాయతీ శ్రీరామపురం గ్రామాల్లో శుక్రవారం శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు అంటించి సూపర్ సిక్స్ క్యాలెండర్లను, కరపత్రాలను అందించారు. టీడీపీ నాయకులు తులగం రవితేజ, జాని, బెల్లంకొండ చిరంజీవి, గాదె కృష్ణ, కొలసాని చైతన్య, టి.దుర్గా, కొలసాని నాగబాబు, టి.వెంకట్రావుపాల్గొన్నారు.

ప్రలోభాలకు తెరలేపిన వైసీపీ

బాపట్ల, మార్చి 15 : అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం వైసీపీ నేతలు అడ్డదారి తొక్కుతున్నారు. వలంటీర్లు, ఆశా వర్కర్లు, యానిమేటర్లు, అంగన్‌వాడీలు ఇలా ఒక్కరేంటి ప్రజా సేవలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రలోభ పెట్టే పనికి తెరతీశారు. ఈ విభాగాల్లో ఒక్కొక్కరికి రూ.5 వేల నగదు పంపిణీ శుక్రవారం మొదలుపెట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ఆయా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరుద్యోగులకు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతినిధులు కూచిపూడి రావాలంటూ ఫోన్‌ల ద్వారా సమాచారం ఇస్తూ తమ వద్దకు రప్పించుకుని నగదు, చీరలు పంపిణీ చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాల్సిందిగా కోరుతున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

టీడీపీ కార్యకర్త బాబురావు గుండెపోటుతో మృతి

అమృతలూరు మార్చి 15 : మూల్పూరు గ్రామానికి టీడీపీ సీనియర్ కార్యకర్త, కేబుల్ ఆపరేటర్ పాముల బాబురావు (60) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ నాయకులు గొట్టిపాటి భానుగంగాధర్ మట్టిఖర్చుల నిమిత్తం కొంత నగదు అందజేశారు. గ్రామ టీడీపీ నాయకులు, ఐమాళ్ళ ప్రమోద్, మూల్పూరు యేసురత్నం పాల్గొన్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

వేమూరులో చలివేంద్రం ప్రారంభం

వేమూరు, మార్చి 15 : వేమూరులో గంగోత్రి వాటర్ ప్లాంట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వేమూరు ఎస్సై రాజశేఖర్ ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ యజమాని పాముల అనిల్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త అన్నే సుశీల, దళిత నాయకుడు బుస్సా నాగరాజు, పాముల సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో నిందితుల అరెస్టు

కొల్లూరు, మార్చి 15 : రెండు సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణ కేసులో ఇరువర్గాల వారిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ టి.మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారంస్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, గత ఆదివారం రాత్రి స్థానిక శివాలయం తిరునాళ్ల సందర్భంగా కొల్లూరు గ్రోమోర్ సెంటర్ వద్ద ఎస్‌సి, కాపు సామాజిక వర్గాలకు చెందిన యువకులు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇరు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదులపై కేసు నమోదు చేశామని, ఆయా కేసుల్లో కాపు సామాజికవర్గానికి చెందిన శిగిలిశెట్టి పవన్‌కుమార్, బావిరెడ్డి ఆకాష్, సనకా సాయి, సనకా గోపీనాథ్, రాముబాలశివ గంగాధర్, మైనర్లు అయిన శిగిలిశెట్టి వెంకటనాగేంద్ర, రేపల్లె లోకేష్‌లపై కేసు నమోదు కాగా రాముబాలశివ గంగాధర్ అనే వ్యక్తి దొరకలేదని డీఎస్పీ తెలిపారు. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన కనపాల చందు, కనపాల చంద్రశేఖర్, చొప్పర వంశీ, కాలం రాఘవ, మొవ్వా సుష్మంత్, గొడవర్తి తేజ, వెంకటేష్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు. రెండు కేసుల్లో మరికొంత మంది నిందితులు ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. అలాగే విధి నిర్వహణలో ఉన్న విలేకర్లను అడ్డుకుని దుర్భాషలాడి దాడులకు ప్రయత్నిస్తే చట్టప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సీఐ రామకృష్ణ, ఎస్ఐ రవీంద్రారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి : జనసేన

రేపల్లె, మార్చి 15 : పట్టణంలోని డ్రెయిన్‌లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని జనసేన పార్టీ నాయకులు న్యాయవాది మెండు సుబ్బారావు కోరారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం జనసేన నాయకులు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో పురపాలక సంఘం ఆటలాడుతుందన్నారు. పట్టణంలోని డ్రెయిన్‌లు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో నిండిపోయిఉన్నాయని, తద్వారా మురుగుకాల్వలలో చుక్కనీరు కూడా బయటకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాసంశెట్టి మహేష్, గరికపాటి గిరిధర్, దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి, ఈవూరి సురేష్, కె.వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల వేళ మతాల పేరుతో చిచ్చుపెడుతున్న బీజేపీ : సీపీఎం

బాపట్ల, మార్చి 15 : ఎన్నికల తరుణంలో మతాల పేరుతో చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలనే బీజేపీ కుతంత్రాలను ప్రజాతంత్రవాదులు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. బాపట్ల పాతబస్టాండ్ కూడలిలో శుక్రవారం అంజుమన్ ఎ ఇస్లామియా కమిటీ, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రమాదేవి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముంగిట సీఏఎ చట్టాన్ని బూచిగా చూపిస్తున్న బీజేపీ కుట్రలను భగ్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సి.హెచ్.గంగయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సి.హెచ్.మజుందార్, శరత్, సుబాషిణి, జిల్లా నూరుబాషా సంఘం నాయకులు ఎల్.సిద్దయ్యఅంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ కరీం జానీ, కార్యదర్శి అబ్దుల్ కరీం, మాజీ అధ్యక్షులు షేక్.జిలానీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సీఏఏ చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

రేపల్లె, మార్చి 15 : ముస్లీం మైనార్టీల ఉనికికి ప్రమాదం తీసుకువచ్చే సీఏఏ పౌరసత్వ సవరణ చట్టం నిబంధనలన్నీ తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. పాత పట్నంలోని పెద్ద మసీదు వద్ద శుక్రవారం సీఏఏ తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ సీపీఎం, లౌకిక పర్యవేక్షణ వేదికగా ప్రచారం నిర్వహించారు. మణిలాల్ మాట్లాడుతూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం సీఏఏ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.ఆశీర్వాదం, బి.ఆగస్టస్, వైనవీస్, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి తరపున ప్రచారం

కొల్లూరు, మార్చి 15 : వేమూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తరుపున టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య మండల టీడీపీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్‌లు ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి ఆనందబాబుకు ఓటు వేయాలని కోరుతూ బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యలవర్తి కోటేశ్వరరావు, వేములపల్లి మోహనకృష్ణ, సుంకర శ్రీను, జివిఎల్‌జి భగవాన్, కోగంటి శివవెంకటేశ్వరరావు, దూళిపూడి కృష్ణ గుమ్మడి సాంబశివరావు, దివి సీతారామయ్య, రావుల రమేష్, దొడ్డపనేని వెంకటేశ్వరరావు, గొరికపూడి ప్రసాద్, కాసరనేని మోహన్, మున్నంగి విజయ్, బుర్రి జగన్, శిగిలిశెట్టి రాఘవరావు, తోట సాంబయ్య, పులివర్తి జ్యోతిబాబు, బోయపాటి తేజ, నర్రా మధు, కొమ్ము తులామాను, తలశిల పండబ్బాయి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కిష్కిందపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని, టీడీపీ నాయకులు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : నక్కా అఖిలేష్

భట్టిప్రోలు, మార్చి 15 : మాజీ మంత్రి, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మండలంలోని ఓలేరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న అఖిలేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ అధ్యక్షులు ఊసా రాజేష్, టీడీపీ మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు పరుచూరి రమేష్, పరుచూరి భాస్కరరావు, వేముపల్లి జగన్నాధరావు, నూతక్కి దినకర్‌బాబు, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, ఎన్. జయపాల్, అంజయ్య, సత్యనారాయణ, రాంబాబు, శివ, సాంబశివరావు, వెంకటేశ్వరరావు, నాగరాజు, ధూళిపాళ్ళ వీరయ్య, టీడీపీ ఎన్‌ఆర్‌ఐ విభాగ నాయకులు పమిడిముక్కల మణికంత తదితరులు పాల్గొన్నారు.



ఓలేరులో ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆనందబాబు తనయుడు అఖిలేష్

ప్రజాగళం సభను విజయవంతం చేయాలి : గూడపాటి



సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

రేపల్లె, మార్చి 15 : ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాగళం పోస్టర్లను విడుదల చేసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 17వ తేదీ చిలకలూరిపేటలో జరిగే ప్రజాగళం సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్‌కల్యాణ్ పాల్గొంటారని, నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రజాగళాన్ని వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌దేనని, అభివృద్ధిలో మాత్రం రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయ కర్త మత్తి భాస్కరరావు, బీజేపీ నాయకులు గుమ్మడి సాంబశివరావు, టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, జీవీ నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, గుర్రం మురహరిరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] SCHEDULE OF THE PROPERTY : Krishna District, Avanigadda Sub District, Avanigadda Mandal, Avanigadda Gram Panchayat Area, Avanigadda Village, R.S.No.6/6 out of Ac. 1.74 cents, an extent of Ac. 0.26 cents or 1271.77 sq.yds or 1063.19 sq.mts of house site and a RCC roof building in a plinth area of 714.93 sq.ft., Mangalore Tiled Verandah in a plinth area of 253.68 sq.ft. and ACC roof Verandah in a plinth area of 330.56 sq.ft. and ACC roof kitchen in a plinth area of 316 sq.ft. etc. with electricity S.C.Nos 1165 and 5416 bearing Old Door No. 1-385 and Present Door No. 1-669, Asst.No.669 bounded by: East : Land of Annapareddy Venkateswarlu 216 Links, South : 24 Links Width Passage to reach Avanigadda-Krishna River Main Road 95 Links, West : Land of Boppana Koteswara Rao etc. 210 Links, North : Land of Manepalli Rushi Kesava Rao etc. 150 Links. Within the above, an extent of Ac.0.26 cents or 1271.77 sq.yds or 1063.19 sq.mts of house site and a RCC roof building in a plinth area of 714.93 sq.ft., Mangalore Tiled Verandah in a plinth area of 253.68 sq.ft., and ACC roof Verandah in a plinth area of 330.56 sq.ft, and ACC roof kitchen in a plinth area of 316 sq.ft. etc., bearing Present Door No.1-669, Asst.No.669 only. This property corresponds to DOC NO: 1770/2009, S.R.O. అవనిగడ్డ.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.




తెలుగుదేశం పార్టీ
ప్రజాగళం బహిరంగ సభకు
రండి.. కదలిరండి.. తరలిరండి..
యువత భవిత కోసం, ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం..
మార్పుకై సాగుతున్న మహా సంగ్రామ పోరాటంలో
మీరు భాగం అవ్వండి.
తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి
బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరై
విజయవంతం చేయండి.
తేదీ:17-03-2024
ఆదివారం రోజున
బొప్పూడి, చిలకలూరిపేట
మధ్యాహ్నం 4 గంటలకు
బాబు ష్యూరిటీ
సంక్షేమం
అభివృద్ధి
భవిష్యత్తు గ్యారెంటీ
తెలుగుదేశం పార్టీ
సైకిల్ గుర్తుకే మన ఓటు
తెలుగుదేశం పార్టీ
సైకిల్ గుర్తుకే మన ఓటు
సవరపు ప్రసాద్ బాబు
బాపట్ల పార్లమెంట్ తెలుగు దేశం నాయకులు
జై తెలుగుదేశం.. జై చంద్రబాబు..



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

ఆదాయం, అభివృద్ధి నిల్.. అప్పులు ఫుల్

- మీ రాజధాని ఎక్కడా అని అడుగుతుంటే సిగ్గేస్తుంది
- 1550వ రోజుకు అమరావతి ఉద్యమం

తుళ్లూరు, మార్చి15: రాష్ట్రానికి ఆదాయం లేదని, అభివృద్ధి అంతక కన్నా లేదని.. కానీ ఒక్కో తలమీద ఐదు లక్షల అప్పు చేశారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1550వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడారు. ఐదేళ్లలో అమరావతి రాజధానిలో తట్ట మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. మూడు రాజధానులు కడతామని సీఎం జగన్‌రెడ్డి కాలయాపన చేశారన్నారు. అమరావతిపై కక్షతో మూడు ముక్కలాటకు తెరతీశాడన్నారు. మీ రాజధాని ఎక్కడా..? అని అడుగుతుంటే సిగ్గేస్తుందన్నారు. రాజధానికి భూములు త్యాగం చేసినందుకు అవమానాలు ఎదుర్కోవల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయటం చేతకాని ముఖ్యమంత్రి మూడు రాజధానులని ప్రజలను మభ్య పెట్టారన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పునైనా గౌరవించి అమరావతి అభివృద్ధిని కొనసాగించాల్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. తుళ్లూరు, మందడం, వెలగపూడి, ఉద్దండ్రాయునిపాలెం, అనంతవరం నెక్కల్లు, వెలగపూడి తదితర రాజధాని గ్రామాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

కుక్కర్ల స్వాధీనం

పెదకూరపాడు, మార్చి 15 : పోలీసుల తనిఖీల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి మండలంలోని కంభంపాడు సమీపంలో తనిఖీలు నిర్వహించారు. రెండు టాటా ఏసీల్లో రసీదులు లేని 1272 కుక్కర్లు ఉన్నట్టు ఎస్ఐ వెంకటరావు తెలిపారు. ఈ విషయమై సత్తెనపల్లి సేల్ ట్యాక్స్ వారికి సమాచారం పంపించామని ఆయన వివరించారు.

అవకాశమివ్వండి.. రుణం తీర్చుకుంటా

- పేదరికం లేని మంగళగిరి నా కల
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

మంగళగిరి సిటీ, మార్చి 15: 'గత ఎన్నికల్లో కేవలం 18 రోజుల ముందు మాత్రమే మంగళగిరి వచ్చాను. ఆనాడు ఓడిపోయినా.. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఇక్కడి ప్రజల మధ్యే వుంటూ సొంత నిధులతో సేవ చేస్తున్నాను. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే ప్రణాళికలు నా వద్ద వున్నాయి. ఈ మారు అవకాశమిచ్చి.. ఆశీర్వదించండి. మీ రుణం తీర్చుకుంటానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని లోకేశ్ ఇచ్చిన నినాదానికి నియోజకవర్గంలోని అన్ని వర్గాల నుంచి విశేష స్పందన వస్తోంది. వివిధ పార్టీల నుంచి టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతుంది. మంగళగిరి పట్టణంలోని 16, 19, 20వ వార్డులకు చెందిన 75 కుటుంబాలు, ఆత్మకూరు గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు శుక్రవారం లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో వీరందరికీ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పట్టణానికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయిప్రసాద్, చిక్కా బాలసూర్యకుమార్, వాకా మాధవ్‌తోపాటు 70 కుటుంబాలు, బట్టు చిదానందశాస్త్రి, చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుంపటి ప్రేమ్‌కుమార్, వేమూరి ప్రభుదాస్‌తోపాటు మరో 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరిలో వరుసగా రెండుమార్లు వైసీపీని గెలిపించినా కనీసం మంచినీళ్ల కూడా ఇవ్వలేదన్నారు. తాను చిరువ్యాపారులకు నాలుగేళ్లుగా వివిధ రకాల బండ్లు అందిస్తుంటే.. ఎన్నికల వేళ వైసీపీ నేతలు హడావిడిగా పంపకాలు చేస్తున్నారని విమర్శించారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో కూడా తన మనసంతా మంగళగిరిలోనే వుందన్నారు. చంద్రబాబు జయహో బీసీ సభలో హామీ ఇవ్వగానే ఇప్పుడు యూ-1 జోన్ ఎత్తివేశారని చెప్పారు. మరో రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు 20 వేల పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని, ప్రభుత్వ భూముల్లో నివాసం వుంటున్న వారికి పట్టాలు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండుసార్లు ఆళ్ల రామకృష్ణారెడ్డిని గెలిపించారు.. కానీ, ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలీదు. నేను ఉండవల్లిలోనే వుంటా. మా ఇంటి తలుపులు ఎప్పుడూ తీసే వుంటాయి. మన నాయకులు కూడా అందుబాటులో వుంటారని తెలిపారు. బులుగు బటన్ నొక్కి రూ.పది అకౌంట్‌లో వేసి.. ఎర్ర బటన్ ద్వారా రూ.వంద కొట్టేయడం జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్థసారథి, ప్రధాన కార్యదర్శులు షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలరు రంగిశెట్టి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన నేతలు, కార్యకర్తలతో కలిసి లోకేశ్ అభివాదం

టీడీపీని గెలిపిద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం

- ప్రజల కోసం నిలబడే వ్యక్తి బ్రహ్మారెడ్డి
- మాచర్లలో 100 పడకల ఆసుపత్రి తీసుకొస్తాం
- టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలు



శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

దుర్గి, మార్చి 15: అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపాలంటే తెలుగుదేశాన్ని గెలిపించుకోవాలని టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. శుక్రవారం దుర్గిలో ఏర్పాటు చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐదేళ్లుగా తాను ఎంపీగా ఉన్నానని, పల్నాడు అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశానని అన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ తీసుకొచ్చేందుకు పార్లమెంట్‌లో ఎంతగానో శ్రమించానని గుర్తు చేశారు. తనను మరోమారు గెలిపిస్తే వరికపూడిశెలను పల్నాడు ప్రాంత ప్రజలకు అందించడంతోపాటు గోదావరి జలాలను నాగార్జున సాగర్‌లో కలిపి తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిలబడే వ్యక్తి జూలకంటి బ్రహ్మారెడ్డి అని, కార్యకర్తల బాగోగుల కోసం ఎంతటి పోరాటమైనా చేయగల వ్యక్తి అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మాచర్లలో వంద పడకల ఆసుపత్రి తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు స్వేచ్ఛ లేదని, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఏ శుభకార్యం చేయాలన్నా అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. నియోజకవర్గంలో తాగునీటిని కంటే మద్యం అందించడంలో గుడుంబా శంకర్ స్థానిక ఎమ్మెల్యే పీఆర్కే తన మార్కును చాటుకున్నారన్నారు. అన్నాతమ్ముళ్లు తమ సంపాదనే నియోజకవర్గాన్ని ఉపయోగించుకున్నారని, అక్రమ మద్యం, గ్రానైట్, గంజాయి, బోడు భూములు అని తేడా లేకుండా విచ్చలవిడిగా వినియోగించుకొని కోట్లాది రూపాయలు సంపాదించారాన్నరు. జనసేన నేతల కృషి ఎనలేనిదని, వారిని చూసి టీడీపీ నేతలు నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి చిరుమామిళ్ల మధుబాబు మాట్లాడుతూ దుర్గి మండలం టీడీపీకి కంచుకోటని, గతంలో టీడీపీకి 16 వేలు మెజార్టీ వచ్చిన సందర్భం కూడా ఉందని అన్నారు. నేతల మధ్య సమన్వయలోపం కనిపిస్తోందని, వాటిని సరిచేసికొని మరలా ఒకతాటిపై రావాల్సిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి, మధుబాబులను టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఘనంగా స్వాగతించి గజమాలతో సన్మానించారు. అనంతరం 30 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, జనసేన నేతలు పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, బూసా రామాంజినేయులు, బీమా అమరయ్య, సూరె బాల సుబ్బారావు, భవన్నారాయణ, కొప్పుల వెంకటరమణ, రుద్రాల రమాదేవి, బీజేపీ నేతలు వెలిదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులు నాకోసం కష్టపడండి

- ఐదు సంవత్సరాలు సేవ చేస్తా
- పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్



సమావేశంలో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్

అమరావతి, మార్చి 15: పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు నెలరోజులు కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రానున్న ఐదు సంవత్సరాలు సేవకుడిగా, రక్షకుడిగా సేవలు అందిస్తానని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన వైకుంఠపురం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు, అక్రమ అరెస్టుల బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అధికారంలోకి రాగానే ఒక్క ఫోన్‌కాల్‌తో పోలీసుస్టేషన్, రెవెన్యూ కార్యాలయంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే శంకరరావును ఇంటికి పంపించే వరకు విశ్రమించనని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి ఆశీస్సులతోనే ఎన్నికల బరిలో నిలబడటం జరిగిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి శ్రీధర్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. సమావేశంలో పాల్గొన్న టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని అన్నారు. పార్టీ నాయకుల ఆశీస్సులతో యువతకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచనతో ప్రవీణ్‌కు సీటు కేటాయించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని మూడు పార్టీల నాయకులు సమష్టిగా పోరాడి ప్రవీణ్ గెలుపునకు కృషి చేసి భారీ మెజారిటీతో చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఐదు మండలాల టీడీపీ, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర వైద్య విధానంలో సంస్కరణలు

- డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ డాక్టర్ బాబ్జి



ఏఎన్‌యూలో జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న డాక్టర్ బాబ్జీ, వీసీ రాజశేఖర్ తదితరులు

గుంటూరు, మార్చి 15: రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మక సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే.బాబ్జి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై మూడురోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. సదస్సుకు డాక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా డాక్టర్ బాబ్జి హాజరై సంక్రమణ వ్యాధులను వైద్యరంగం సమర్థంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ ఏడాది నుంచి ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు. అలాగే కృత్రిమ మేథస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతో పాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీవెంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్‌వీ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుండి 140 పరిశోధన పత్రాలు వచ్చాయని వివరించారు. సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూప రాణి, తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ.చంద్రమోహన్, భోపాల్‌లోని ఎయిమ్స్ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, మంగళగిరి ఎయిమ్స్ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్, వివిధ దేశాల నుంచి పలువురు పరిశోధకులు ఎంబీఏ హాస్పిటల్ విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ సాదిక్ సయ్యద్, డాక్టర్ బి.శ్రీధర్ రెడ్డి, డాక్టర్ చుండీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుర్గి, మార్చి 15: మండల కేంద్రమైన దుర్గి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో మండలంలోని గజాపురంకు చెందిన మూఢావత్ సోమ్లానాయక్(35) మృతిచెందారు. గ్రామానికి చెందిన సోమ్లానాయక్ వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. శుక్రవారం గోతాలు కోసం దుర్గి గ్రామానికి వచ్చి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. దుర్గి శివారులోని పెట్రోల్ బంక్ వద్ద ముందుగా వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన సోమ్లానాయక్‌ను 108 అంబులెన్స్ మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. దీనిపై ఎస్ఐ కోటయ్య కేసు నమోదు చేశారు.

మాచర్లలో చోరీ.. ఆభరణాల అపహరణ

మాచర్ల రూరల్, మార్చి15: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల ఓ గృహంలో చోరీ జరిగింది. ఆ ప్రాంతంలో నివాసముంటున్న భార్యభర్తలు బాలయ్య, పుల్లమ్మ రోజూ రాత్రి సమయంలో తమ కోడళ్ల నివాసముంటున్న పీడబ్ల్యూడీ కాలనీకి వెళ్తుంటారు. రోజు మాదిరిగా గురువారం రాత్రి కూడా వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి తలుపులు తాళాలు పగులకొట్టి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా బీరువా పగులకొట్టి రూ.2.50 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలతోపాటు రూ.20 వేలు నగదు, సెల్‌ఫోన్ అపహరణకు గురైనట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు.

మిర్చి వ్యాపారి అదృశ్యం

- రూ. 5 కోట్ల మేరకు రైతులకు బకాయి
- శుక్రవారం సాయంత్రం నుంచి ఫోన్ స్విచ్ఆఫ్
- తీవ్ర ఆవేదన చెందుతున్న రైతులు, ట్రేడర్లు

గుంటూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మిర్చి కమీషన్ వ్యాపారి ఒకరు రైతులను నిలువునా ముంచాడు. హఠాత్తుగా శుక్రవారం కనిపించకుండా పోయాడు. తాను ఫలాన వ్యక్తులు, ఫరంలకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, వాటిని తన ఆస్తి అమ్మి ఇవ్వాల్సిందిగా ఒక లేఖ విడుదల చేశారు. దాంతో అతనికి మిర్చి విక్రయించిన రైతులు లబోదిబోమంటున్నారు. దాదాపుగా రూ.5 కోట్ల మేరకు రైతులకు, వేరే సంస్థలకు అప్పు చెల్లించాల్సి ఉందని దిగుమతి వ్యాపారస్థులు అంచనా వేస్తున్నారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మిర్చియార్డులో చాముండేశ్వరి ట్రేడర్స్ అనే కమీషన్ (దిగుమతి) కొట్టు ఉంది. దీనికి తోట ఉదయచంద్రరావు అనే వ్యక్తి మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్నారు. ఈ సీజన్‌లో చాలామంది రైతుల వద్ద మిర్చిని కొనుగోలు చేసి వారికి బకాయిలు చెల్లించలేదు. దీంతో కొద్ది రోజులగా రైతులు ఆ దుకాణం చుట్టూ తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయచంద్రరావు కనిపించకుండాపోయి తన సంతకంతో ఒక లేఖని విడుదల చేశారు. టి.సుధారాణి, చంద్రశేఖర్, వేణు నన్ను క్షమించమంటూ లేఖ రాశారు. తాను కొన్ని అప్పులు చేసిన కారణంగా ఇల్లు వదిలి వెళ్లిపోతున్నానని అందులో పేర్కొంటూ ఈ అప్పులకు తన భార్య, పిల్లలకు సంబంధం లేదన్నారు. తన పార్టనర్ టి.రాంబాబుకు కూడా ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ లేఖ శుక్రవారం సాయంత్రం యార్డులో వెలుగులోకి రావడంతో ఉదయచంద్రరావుకు మిర్చి సరుకు అమ్మిన వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యార్డు సూపర్‌వైజర్ పర్యవేక్షణ లోపం వలనే ఇదంతా జరిగిందని ఆరోపిస్తున్నారు. మిర్చియార్డులో ఏటా ముగ్గురు, నలుగురు దిగుమతి వ్యాపారస్థులు ఇలా రైతులను నిలువునా మోసం చేయడం సర్వసాధారణంగా మారిపోయింది.

జిల్లా పరిషత్‌లో పదోన్నతులు



పదోన్నతులు పొందిన వారికి నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హెని క్రిస్టీనా

గుంటూరు సిటీ, మార్చి 15: గుంటూరు జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతులు దక్కాయి. శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా పదోన్నతులు పొందిన వారికి ఉత్తర్వులను అందజేశారు. సత్తెనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తన్నీరు శ్రీనివాసరావు, బాపట్లలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లావణ్యలు పదోన్నతి పొందిన వారిలో ఉన్నారు. వీరిని అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. బ్యాక్‌లాగ్ పోస్టుల్లో ఉద్యోగం సాధించిన నవ్యశ్రీకి జాగర్లమూడి మండల పరిషత్ కార్యాలయంలో రాత్రి కాపలాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు మోహన్‌రావు, పూర్ణ చంద్రారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

1,12,364 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 1,15,599 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,32,064 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 77,285 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	19500
నెంబరు 5	12000	17000
273	10000	15000
341	9000	19500
4884	12000	15000
సూపర్ 10	13500	13500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	10000	19000
దేవనూరుడీలక్స్	10000	19000
తెల్లకాయలు	5000	12500

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.20
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

రూ.1.48 కోట్ల నకిలీ పురుగు మందులు స్వాధీనం

మేడికొండూరు/గుంటూరు సిటీ, మార్చి 15: గుంటూరు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మేడికొండూరు మండలం పేరేచర్లలో నకిలీ పురుగు మందుల గుట్టు రట్టయింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించి రూ.1.48 కోట్ల విలువ చేసే నకిలీ పురుగు మందులను పట్టుకున్నారు. స్థానికంగా ఉన్న నికిత కిసాన్ సేవా కేంద్రంలో నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. తనిఖీకి వెళ్లిన అధికారులు అక్కడ ఉన్న సేంద్రియ పురుగు మందుల తయారీకి వినియోగించే భారీ ముడిపదార్థాలు చూసి నివ్వెరపో యారు. ఒక్క వ్యాపారి వద్దే రూ.1.48 కోట్ల విలువ చేసే ముడి పదార్థాలు దొరకడంతో లోతైన విచారణ చేపట్టారు. ఏ విధమైన ఇన్వాయిసులు, బిల్లులు లేకుండా శివప్రసాద్ అనే వ్యక్తి సేంద్రియ ఉత్పత్తులు పేరిట నకిలీ పురుగు మందులు తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సదరు వ్యాపారికి పురుగు మందులు, ఎరువులు అమ్మేందుకు మాత్రమే అనుమతి ఉన్నట్లు తేల్చారు. సుమారు ఐదురకాల సేంద్రియ ముడి పదార్థాలను కనుగొన్నారు. నకిలీ పురుగు మందుల కోసం నిల్వవుంచిన సేంద్రియ ముడి పదార్థాల విలువ రూ.1.48 కోట్లు ఉంటుందని విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు తెలిపారు. వ్యాపారిపై మేడికొండూరు పోలీసుస్టేషన్‌లో సెక్షన్ 420 కింద క్రిమినల్ కేసు నమోదు చేయవలసినదిగా స్థానిక వ్యవసాయ అధికారి ఫిర్యాదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామ చంద్రయ్య, స్థానిక వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పేరేచర్లలో స్వాధీనం చేసుకున్న నకిలీ పురుగు మందులను పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు

బొప్పూడిలో.. ప్రజాగళం



- రేపటి సభకు నామకరణం
- 300 ఎకరాల్లో అసాధారణ ఏర్పాట్లు
- పనులను పరిశీలించిన కూటమి నేతలు
- ఎస్‌పీజీ నిఘాలో వేదిక, హెలిప్యాడ్ల నిర్మాణం
- సభను విజయవంతం చేయాలని నేతల పిలుపు

చిలకలూరిపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రజాగళంగా నామకరణం చేశారు. 300 ఎకరాల సువిశాల ప్రాంగణంలో అసాధారణ రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. బొప్పూడి వేదిగా ఎన్‌డీఏ నేతలు ప్రజాగళాన్ని వినిపించనున్నారు. సభకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వేదిక, వీఐపీ గ్యాలరీ, వాహనాల పార్కింగ్, బారికేడ్ల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ హాజరు కానుండటంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రాంగణం అంతా బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. ఎస్‌పీజీ నిఘాలో సభావేదిక, హెలిప్యాడ్ల నిర్మాణం జరుగుతుంది. మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ప్రత్యేక హెలికాప్టర్లలో సభా ప్రాంగణానికి రానున్నారు. దీంతో వీరి కోసం ప్రత్యేకంగా హెలిప్యాడ్ల నిర్మాణాలు చేపట్టారు. సభకు వచ్చే లక్షలాది మందికి అవసరమైన భోజనం, తాగునీరు వంటి సౌకర్యాలను సమకూరుస్తున్నారు. ఆయా ఏర్పాట్లను సదరు కమిటీలు పర్యవేక్షిస్తున్నాయి.

పనులను పరిశీలించిన నేతలు

సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, ఉండవల్లి శ్రీదేవి, టీడీపీ, జనసేన నాయకులు టీడీ జనార్ధన్, నన్నపనేని రాజకుమారి, కొమ్మారెడ్డి పట్టాభిరాం, కళ్యాణం శివశ్రీనివాస్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీ మాగంటి బాబు తదతర నేతలు పరిశీలించారు.



వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

అత్యవసర వైద్యానికి ఏర్పాట్లు

మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ముఖ్య నేతలు సభకు వస్తున్న సందర్భంగా అవసరమైతే అత్యవసర వైద్య సదుపాయం కోసం చిలకలూరిపేటలోని కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సిద్ధం చేశారు. వైద్యశాఖ, ఎస్‌పీజీ అధికారులు సభా ప్రాంగణం నుంచి ఆస్పత్రి వరకు శుక్రవారం ట్రయిల్ రన్ చేశారు. అనంతరం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కొమ్మినేని వీరశంకర్‌తో మాట్లాడారు. శని, ఆదివారాల్లో ఆస్పత్రిలో కొన్ని ప్రత్యేక రూములను ఏర్పాటు చేసి ఉంచాలని కోరారు.

రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తు

రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలన్నారు. మూడు పార్టీల ఆధ్వర్యంలో మొదటిసారి బొప్పూడిలో జరిగే ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, బీజేపీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. పాతూరి నాగభూషణం మాట్లాడుతూ ప్రజాగళం సభ వైసీపీకి విషగరళంగా మారుతుందన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పండుగ వాతావరణంలో జరిగే ప్రజా గళం సభకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.



సిద్ధమవుతున్న హెలీప్యాడ్‌లు



సభా ప్రాంగణం

సభకు బస్సులు కావాలి

- ఆర్టీసీ అధికారులకు టీడీపీ నేతల వినతులు
- బస్సుల ఏర్పాటులో తటపటాయిస్తోన్న అధికారులు

గుంటూరు: ఎన్‌డీఏ ఆధ్వర్యంలో బొప్పూడిలో జరిగే ప్రజాగళం సభ కోసం జనసమీకరణకు ఆర్టీసీ బస్సులు కావాలని టీడీపీ నేతల నుంచి ఆర్టీసీ అధికారులకు విజ్ఞాపనలు వస్తున్నాయి. తమకు 17న సభకు బస్సులు కావాలని ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో నిలిచిన టీడీపీ అభ్యర్థులు కోరినట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. పొన్నూరు, మంగళగిరి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల నుంచి ఇప్పటికే 70 నుంచి 90 బస్సుల వరకు కోరినట్లు సమాచారం. పల్నాడు నియోజకవర్గం నుంచి అత్యధిక స్థాయిలో బస్సులు కావాలని కోరినట్లు తెలిసింది. అయితే బస్సుల ప్రతిపాదనలపై తమకు నివేదించాలని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. దీంతో డిపో అధికారులు తమకు వచ్చిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు నివేదించే పనిలో ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బస్సులు కేటాయిస్తామని ఇన్‌చార్జి డీపీటీవో నర్రా శ్రీనివాసరావు తెలిపారు. అయితే వైసీపీ నేతలు అడిగిందే తడవుగా బస్సులు సమకూరుస్తోన్న అధికారులు ఉమ్మడి సభకు సంబంధించి బస్సుల ఏర్పాటులో తటపటాయిస్తోన్నారన్న విమర్శలున్నాయి.



ఎన్నికల నగారా.. నేడే

- మధ్యాహ్నం 3 గంటలకు షెడ్యూల్ ప్రకటన
- ఆ వెంటనే అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి
- ఏ దశలో ఎన్నికలు జరుగుతాయనేదానిపై సర్వత్రా ఉత్కంఠ

గుంటూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నగార శనివారం మోగనుంది. జాతీయ ఎన్నికల సంఘం ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటన శనివారం మధ్యాహ్నం ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది, ఆంధ్రప్రదేశ్‌లో ఏ దశలో జరుగుతాయనే అంశాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. 2019లో తొలి విడతలోనే ఏపీలో ఎన్నికలు జరిగాయి. ఈ దఫా ఏ విడతలో జరుగుతాయో చూడాలి. కొన్ని పార్టీలు తొలి విడతలో జరగాలని, చివరి విడతల్లో జరిగితే బావుంటుందని మరికొన్ని పార్టీలు భావిస్తున్నాయి. అయితే ఏ విషయం శనివారం సాయంత్రం లోపు తేలిపోతుంది. ఢిల్లీలో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే జిల్లా ఎన్నికల అధికారులు వేణుగోపాల్‌రెడ్డి(గుంటూరు), శివశంకర్ (పల్నాడు), రంజిత్‌బాషా (బాపట్ల)లు ఎక్కడికక్కడ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. షెడ్యూల్ ప్రకటన తర్వాత నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ఆయా అధికారులు ప్రకటిస్తారు. ఆ తర్వాత నుంచి అనుమతి లేని ఫ్లెక్సీలు, జెండా దిమ్మెల తొలగింపు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం వంటివి చేపడతారు.

ఇక నుంచి ఖర్చులకు కట్టడే..

ఇప్పటివరకు ఎన్నికల్లో సీట్లు ఆశిస్తున్న అభ్యర్థులు ప్రచార కార్యక్రమాల కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెట్టారు. సీట్లు ఖరారు అయిన వారు కూడా ప్రచారాల కోసం విస్తృతంగా వ్యయం చేస్తున్నారు. అయితే శనివారం షెడ్యూల్ ప్రకటన తర్వాత నుంచి అంటే శనివారం నుంచి ఆచితూచి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ప్రచారాలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆమోదం తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడే ఖర్చులు పెట్టి ఆ వివరాలను ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ కమిటీకి అందజేయాల్సి ఉంటుంది. అంటే ఒకవిధంగా వారి ప్రచార ఖర్చులకు కళ్లెం పడినట్లే.


> **ప్రతీ దానికి అనుమతి తీసుకోవాల్సిందే**
>
> ఆదివారం నుంచే జిల్లా వ్యాప్తంగా జరిగే రాజకీయ పార్టీల సభలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తుగా పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అలానే రాత్రి 10 గంటల వరకే ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణకు అనుమతి ఉంటుంది. వీవీఐపీల పర్యటనల సమయంలో హెలికాప్టర్‌లు, డ్రోన్‌లకు కూడా అనుమతులు తీసుకోవాలి.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు శుభం కార్డు

కొన్ని రోజుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు పెద్దఎత్తున అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. ఇటీవల సిమెంట్‌రోడ్లు, పైపులైన్లు, కాలువల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి పనులు చేయిస్తున్నారు. కొన్ని అయితే ఇప్పటికే పూర్తికాగా వాటిని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవాలు కూడా చేశారు. వీటికి శనివారం సాయంత్రం నుంచి శుభంకార్డు పడనుంది. ఇకపై ఎవరైనా శంకుస్థాపన చేసినా, అభివృద్ధి పనికి ప్రారంభోత్సవం జరిపినా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది. వలంటీర్లను పోలింగ్ ఏజంట్లుగా కూడా నియమించడానికి వీల్లేదని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎస్ ఉత్తర్వులను పంపించారు. దీంతో శనివారం నుంచి వలంటీర్ల కదలికలపై గట్టి నిఘానే ఉంటుంది.

> **రంజాన్ వేళలు**
>
> ఇఫ్తార్ (సాయంత్రం) 6.23(శనివారం)
>
> సహారీ (ఉదయం) 4.58 (ఆదివారం)

ఈ-కేవైసీల పై ఒత్తిడి



- అర్ధరాత్రి సంక్షేమ లేఖల పంపిణీ
- సచివాలయ ఉద్యోగుల అనధికార వాడకం
- కోడ్‌తో శనివారంకల్లా పూర్తి చేసి..
- ఆ తర్వాతే ఇళ్లకెళ్లాలని హుకుం
- ఉన్నతాధికారుల ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల పరుగులు
- ఒక్కో ఉద్యోగికి ముగ్గురు వలంటీర్లు..
- ఒక్కో వలంటీర్‌కు ఐదు కుటుంబాల బాధ్యత

గుంటూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): 'ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలన్నింటికీ ఈ-కేవైసీ చేయించాలి. ముఖ్యమంత్రి పేరుతో ప్రతి లబ్ధిదారుడి పేరుతో వచ్చే లేఖను వారికిచ్చి అది కూడా ఈకేవైసీ చేయించాలి. ఈ మొత్తం వ్యవహారం కోడ్ వచ్చే లోపు.. అంటే శనివారం మధ్యాహ్నానికల్లా పూర్తి చేయాలి. ఆ తర్వాతే ఇళ్లకు వెళ్లాలి. అర్ధరాత్రి అయినా.. అపరాత్రి అయినా ఆ పని పూర్తి చేయా ల్సిందే.' అని సచివాలయ ఉద్యోగులపై ఉన్నతాధికారుల ఆదేశాలు. ఉద్యోగులు, వలంటీర్ల గ్రూపుల్లో ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ అధికారులు వారిని పరుగులు పెట్టిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందన్న వార్త తెలియగానే వారిపై ఇప్పటి వరకూ ఉన్న ఒత్తిడి తారాస్థాయికి చేరింది. దీంతో ఒత్తిడి భరించలేని ఉద్యోగులు లబ్ధిదారుల వేటలో పడ్డారు. ఆఫీసులు వదిలి వలంటీర్లను వెంటబెట్టుకుని శుక్రవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు రోడ్లవెంట తిరుగుతున్నారు. సచివాలయ ఉద్యోగులను సొంత కార్యక్రమాలకు అడ్డగోలుగా వాడేస్తోందనడానికి ఇదో ఉదాహరణ.



ఈ ఒక్క రోజు అర్జెంట్ గా అందరు సచివాలయం functionaries కూడా ఫీల్డ్ కి వెళ్లి HCM LETTER distribution కంప్లీట్ చేయవలెను. అలాగే వాలంటీర్ ల దగ్గర ఆరోగ్య శ్రీ కార్డు లు ఏమైనా వున్నా, మిస్సింగ్ ఫోటో EKYC లు ఏమైనా వున్నా అర్జెంట్ గా కంప్లీట్ చేయమని చెప్పండి అర్జెంట్ సీరియస్ గా తీసుకొని ఈ ఒక్క రోజు అందరు functionaries కష్ట పడండి.

సచివాలయ ఉద్యోగులకు అందిన వాట్సాప్ సందేశాల స్క్రీన్‌షాట్స్.

ఎన్నికలు సమీపించే కొద్దీ వారిపై విపరీతంగా ప్రభుత్వం ఒత్తిడి పెంచింది. గత నెల రోజులుగా సచివాలయ విధులతోపాటు ఈ- కేవైసీల పేరుతో వారిపై మోయలేని భారం మోపింది. కేవలం వలంటీర్లకే పరిమితమైన ఈ-కేవైసీ లాగిన్లను సచివాలయ ఉద్యోగులకు కూడా కేటాయించి వారిని కూడా వీధుల వెంట తిప్పుతోంది. 'హెచ్‌సీఎం లెటర్' పంపిణీ చేసి లబ్ధిదారుల వేలిముద్రతో ఈ- కేవైసీ చేయించేందుకు ఒక్కో సచివాలయ ఉద్యోగికి ముగ్గురు వలంటీర్ల బాధ్యత అప్పగించారు. వారితోపాటు సచివాలయ ఉద్యోగులు కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ-కేవైసీ లోగుట్టు ఒక్కో వలంటీరుకు ఐదు కుటుంబాల ఓట్లను ఖాయం చేయడమేనని సమాచారం. ఇందుకోసం రహస్య సమావేశాలు పెట్టి అధికారపార్టీ నేతలు మౌఖిక ఆదేశాలు కూడా జారీ చేశారు. వారిని సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులకే అప్పగించారు.

కోడ్ కోసం ఎదురుచూపులు

ఈ-కేవైసీపీ భారం, అధికార పార్టీ నేతల ఆదేశాల నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులు సతమతమవుతున్నారు. ఈ ఒత్తిడి నుంచి బయటపడే మార్గం లేక శారీరకంగా, మానసికంగా కూడా కుంగిపోతున్నట్లు పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. మార్చి నెల మొదలైననాటి నుంచి ఎన్నికల కోడ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైతే కోడ్ అమలులోకి వస్తుంది.. అధికారులు, అధికార పార్టీ నేతల ఒత్తిడి తగ్గుతుందని వారు ఆశపడ్డారు. నోటిఫికేషన్ జాప్యం జరిగేకొద్దీ వారు కుంగిపోతున్నారు. శనివారం నుంచైన కోడ్ అమలులోకి వస్తే ఊపిరి పీల్చుకోవచ్చని వారు ఆశగా ఎదురు చూస్తున్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యం



- అర్హుల ఓటు హక్కు వినియోగానికి చర్యలు
- పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ
- 85 ఏళ్లు దాటిన వారు దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుంచే ఓటు
- ఎన్నికల సన్నద్ధతపై ఆంధ్రజ్యోతితో కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): 'శాంతియుత ఎన్నికలే లక్ష్యం. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తాం. ఈసీ మార్గదర్శకాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోం. ఓటర్లు అందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణాన్ని కల్పిస్తాం. నగదు, మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన రోజు నుంచే డబ్బు తరలింపుపై నిఘా పెడతాం.' అని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ఫారం-6లు స్వీకరిస్తాం

గత ఏడాది జూన్ నుంచి స్పెషల్ సమ్మరి రివిజన్‌ను పకడ్బందిగా నిర్వహించాం. ఈ ఏడాది జనవరి 22న స్పెషల్ సమ్మరి రివిజన్‌ను పూర్తి చేశాం. నామినేషన్ల దాఖలు గడువు తేదీ వరకు కొత్త ఫారం-6లు మాత్రమే స్వీకరిస్తాం. నామినేషన్ గడువుకు పది రోజుల ముందు వచ్చిన దరఖాస్తులన్నింటినీ నిబంధనల ప్రకారం పరిష్కరిస్తాం.

1510 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు..

జిల్లా వ్యాప్తంగా 1510 పోలింగ్ స్టేషన్లను గుర్తించాం. దివ్యాంగుల సౌలభ్యం కోసం ర్యాంప్‌ను, వీల్‌చైర్స్‌ను అందుబాటులో ఉంచుతాం. 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును ఈసీ తొలిసారి కల్పించింది. వారు నోటిఫికేషన్ వచ్చాక దరఖాస్తు చేసుకుంటే ఇంటినుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.

సిబ్బందికి శిక్షణ

పోలింగ్ విధుల్లో భాగస్వాములయ్యే సిబ్బందికి ఇప్పటికే పలు దఫాలుగా శిక్షణ ఇచ్చాం. ఆర్‌వోలు, ఈఆర్‌వోలను ఇప్పటికే అపాయింట్ చేశాం. పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించేలా సిబ్బందికి అన్ని అంశాలపై అవగాహన కల్పించాం.

27 చెక్‌పోస్టులు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి 50,000కు పైన నగదు తీసుకెళ్లాలంటే కచ్చితంగా తగిన ఆధారాలు చూపించాలి. లేకుంటే సీజ్ చేస్తాం. జిల్లా వ్యాప్తంగా 27 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఓటర్లకు నగదు పంపిణీ, ప్రలోభాలు ఇతరత్రా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకునేలా ఆదేశిస్తాం.అర్హులైన ఏ ఒక్కరూ ఓటుకు దూరం కాకూడదనే విధంగా నమోదు ప్రక్రియ చేపడుతున్నాం. వారు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. కొత్త ఓటరు నమోదుపై అవగాహన శిబిరాలను చేపట్టాం. అందుకు తగ్గట్లే తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య జిల్లాలో గణనీయంగా

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి



నెహ్రూ కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల, మార్చి 15: పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్టు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి చెప్పారు. శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు, దుకాణదారులు, కూరగాయలు, పండ్ల మార్కెట్‌లో దుకాణాల నిర్వాహకులతో మాట్లాడారు. ఎరికివారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఉమాశంకర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకిటౌన్, మార్చి 15: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో -2 బూదాటి సుధాకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018 జూన్ 2 నుంచి 2019 మే 31 మధ్య జన్మించినవారు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 25లోగా అన్ని సచివాలయాలు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

18 నుంచి ఒంటిపూట బడులు

అద్దంకిటౌన్, మార్చి 15: మండలంలోని అన్ని యాజమాన్య ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఈనెల 18 నుంచి ఏప్రిల్ 23 వరకు ఉదయం పూట బడులు నిర్వహించాలని ఎంఈవో1 డి.గంగాధర్, ఎంఈవో2 బి.సుధాకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని పేర్కొన్నారు.

పాఠశాలకు వితరణ

పంగులూరు, మార్చి 15: మండలంలోని నూజెళ్ళపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు రూ.12 వేల విలువ చేసే మూడు సిమెంట్ బల్లలు సమకూర్చారు. పాఠశాల ప్రాంగణంలో పిల్లలు సేదతీరేందుకు వీలుగా వీటిని ఏర్పాటుచేశారు. ఖమ్మం జిల్లాలో గ్రానైట్ వ్యాపారంలో స్థిరపడిన పమిడిపాడు గ్రామస్థుడు కేమా ఆంజనేయులు, భార్య వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు లక్ష్మీనారాయణ వీటిని సమకూర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు తెలిపారు. పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు దాత లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

బల్లికురవ, మార్చి 15: బల్లికురవలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) జూనియర్ కళాశాలలో 2024-2025లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.సరళకుమారి పేర్కొన్నారు. 6వ తరగతి, ఇంటర్ ఎంఈసీలో చేరేందుకు సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9110369460, 7780225478, 8639734009 నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

కూటమి సభకు తరలిరావాలి

కొత్తపేట(చీరాల), మార్చి 15: చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఈనెల 17న జరగనున్న టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి సభకు చీరాల నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని ఆయా పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జనసమీకరణకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, ఏడుకొండలు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాల్గొనే ప్రజాగళం సభను విజయవంతం చేసేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మూడు పార్టీల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

చీరాల, మార్చి 15: మండల పరిధిలోని జాండ్రపేట, తోటవారిపాలెం గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సాయంచేయాలి

చీరాలటౌన్, మార్చి 15: ఆపదలో ఉన్నవారికి సాయం అందించి మానవత్వం చాటుకోవాలని మాజీమంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి పేర్కొన్నారు. పోపూరి భూలక్ష్మీకుమారి జ్ఞాపకార్థం భర్త శ్యామ్‌సుందరరావు ఆర్థిక సహకారంతో స్థానిక మహిళా మండలి ఆధ్వర్యంలో 25 మంది హెచ్ఐవి రోగులకు రూ.8 వేలు విలువగల పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చేయూత అందించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, పీడీ శ్రీనివాసరెడ్డి, నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, మార్చి 15: దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాజుబంగారుపాలెం జడ్పీ పాఠశాల హెచ్ఎం షేక్ కాలేషావలి అన్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామిట్రీ బాక్సులు, లాంగ్ స్కేల్‌లను దాతలు శుక్రవారం అందజేశారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు 35 మందికి రాజుబంగారుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కుక్కలవారిపాలెం సరస్వతి ట్యూషన్ ప్రిన్సిపాల్ వడ్లమూడి వేణుబాబు అందజేసిన ప్యాడ్లు, పలువురు దాతలు అందజేసిన పెన్నులు, లాంగ్ స్కేల్స్, జామెంట్రీ బాక్సులను దాతలు, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కడవకుదురు జడ్పీ పాఠశాల హెచ్ఎం కుర్రా రామారావు, ఉపాధ్యా యులు రంగని శ్రీనివాసరెడ్డి, పద్మనాభం, అంకయ్య, పోతురాజు, వీరేశ్వర శాస్త్రి రమణి, పి.శ్రీలక్ష్మి, నాగమణి, మల్లిక పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

మార్టూరు, మార్చి 15: ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి కనబరచే విధంగా కృషి సఖిలు ప్రోత్సహించాలని ఏపీఎం చిన్నయ్య అన్నారు. గత ఐదు రోజుల నుండి ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖిలకు ఇస్తున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా చిన్నయ్య మాటాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా కృషి సఖిలకు శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. మార్టూరులో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం మోహన్, ఏపీఎం రాజారత్నం, రాజశేఖర్, లక్ష్మీప్రసన్న, వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, అప్పారావు, భారతి, ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీరాలటౌన్, మార్చి 15: దండుబాట ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం తాత్కాలిక అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైకుంఠపురం, విఠల్‌నగర్, ఉజిలీపేట, జయంతిపేట, ప్రాంతాలలో ఈ అంతరా యం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

మూడు పార్టీల కలయిక రాష్ట్ర భవిషత్తు కోసమే

అద్దంకిటౌన్, మార్చి 15: మూడు పార్టీల కలయిక రాష్ట్ర భవిషత్తు కోసమేనని, ఈనెల 17న బొప్పూడిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి అద్దంకిలోని కామేపల్లి కల్యాణ మండపంలో అద్దంకి పట్టణ, రూరల్ గ్రామాల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు ప్రజాగళం సభకు తరలిలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. అందుకు ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు చిన్ని లక్ష్మీశ్రీనివాసరావుతో పాటు పరిశీలకులు పాల్గొన్నారు.

వైసీపీకి గుణపాఠం తప్పదు!

- 17న 'ప్రజాగళం'కు తరలిరావాలి
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మార్చి 15: అరాచక వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం బల్లికురవలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17 చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రజాగళం పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈసభకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. మూడు పార్టీలు కూటమిగా ఏర్పాటయిన తదుపరి మొదటిసారిగా జరుగుతన్న బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ హాజరవుతున్నట్లు చెప్పారు. బల్లికురవ మండలం నుంచి 30 వేల మంది వరకు తరలిరావాలన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలకు గుణపాఠం చెప్పేందుకు కూటమి ఏర్పాటయిందన్నారు. ఈనెల 10న మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. 15 లక్షల మంది వచ్చారని ప్రచారమేనని, అక్కడ వచ్చింది లక్ష మందే అని అన్నారు. గ్రీన్ మ్యాట్లు వేసి గ్రాఫిక్స్ సినిమా చూపించారని అన్నారు. టీడీపీ సభ చూశాక వారికి బహిరంగ సభ ఎలా ఉంటుందో అర్థం అవుతుందని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు.

సమావేశంలో మండల పార్టీ నేతలు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవిందరావు, పావులూరి సత్యనారాయణ, అమరనేని కాశీవిశ్వనాథం, గొట్టిపాటి లక్ష్మయ్య, చెరుకూరి అంజయ్య, పోగుల చంద్రశేఖర్, గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, ముండ్రు చిన దానయ్య, దద్దాల అంజయ్య కోట శ్రీనివాసరావు, తన్నీరు ఏడుకొండలు, పరుసు ప్రసాద్, మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్, నాగినేని సాంబయ్య, వేల్పుల దానయ్య, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, అమరనేని వినోద్, గుంజి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసమే కూటమి

పంగులూరు, మార్చి 15: రాష్ట్ర భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పాడ్డాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరంలోని టీడీపీ మండల కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కొరిశపాడు, పంగులూరు మండలాల పార్టీ నేతలు, అనుబంధ సంఘాల నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద ఈనెల 17న జరిగే ప్రజాగళం సభకు నియోజకవర్గ పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో జగన్మోహనరెడ్డి పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని చెప్పారు. జగన్మోహనరెడ్డి పాలనను అంతమొందించి, రాష్ట్రంలోని ఐదు కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో మూడు పార్టీలు ఒకతాటిపై నిలిచాయన్నారు. బొప్పూడి వేదికగా నిర్వహించబోయే బహిరంగసభ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు దశ, దిశ నిర్దేశించనున్నట్లు చెప్పారు. సభకు అద్దంకి నియోజకవర్గం నలుమూలల నుండి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. జగన్మోహనరెడ్డి గద్దెదిగే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంగులూరు, కొరిశపాడు మండలాల టీడీపీ నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.



బల్లికురవలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

టీడీపీలో చేరిన కొరిశపాడు కాలనీవాసులు

మేదరమెట్ల, మార్చి 15: కొరిశపాడుకు చెందిన పలువురు ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి కొరిశపాడు వచ్చిన రవికుమార్‌కు గ్రామస్థులు మేళతాళాలు, బాణ సంచాతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా 25 కుటుంబాలు రవికుమార్ సమక్షంలో టీడీపీకి మద్దతు ప్రకటించారు. రవికుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అ మలు చేసిన పలు పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. కొరిశపాడు ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి రెండు వరుసల సిమెంట్ రోడ్ల నిర్మాణం తానే మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయించినట్టు చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో చేగుండి అమర్‌నాథ్, గుడిమిట్ల శ్రీకాంత్, బెజవాడ దుర్గారావు, వేణు, త్రిమూర్తి, సుబ్బయ్య, బి.శ్రీను, మహేష్, బద్రీ, శివ, కళ్యాణ్, జ్యోతి, గురవయ్య, చిన్న వెంగయ్య, పి.వెంగయ్య, రాజేష్, ఆశోక్, చిన్న, కార్తీక్, వెంకటేశ్వర్లు, జి.శ్రీను, పూర్ణచంద్రరావు, మార్కు, హరిబాబు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

- వచ్చే ఎన్నికల్లో కూటమిదే అధికారం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన కొత్తపాలెం గ్రామస్థులు

చినగంజాం, మార్చి 15: రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిదే అధికారమని చెప్పారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలో గల క్యాంపు కార్యాలయంలో చినగంజాం మండలం కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని సత్తాయి మాలపల్లి గ్రామానికి చెందిన 30 వైసీపీ కుటుంబాల వారు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు రాజు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సేరు నరసింహమూర్తి, వల్లెపు సుబ్బారావు, మెడ హనుమంతరావు, దేవరకొండ ధనుంజయ్, వల్లెపు బాలజీ, ప్రతాప్, లక్ష్మీనారాయణ, బేతాల జోహానుమబాబు, మేడ శ్రీను, పంది సుగుణరాజు, సోపర్ల ఇమ్మానియేలురెడ్డి, సేరు నరసింహారావు, దండిపోగు అంజయ్య, భవాని, ప్రసాద్, గోపి, వెంకటేశ్వర్లు కుంచాల శ్రీనుకు ఎమ్మెల్యే ఏలూరి టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఆరాచక పాలన అంతానికే బొప్పూడి వద్ద ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌లు తలపెట్టిన ప్రజాగళం సభ అని అన్నారు. రాష్ట్రం ప్రగతి బాట పట్టే రోజులు త్వరలో ఉన్నాయన్నారు. ప్రజలంతా ఆలోచించి ఓటు వేసే ముందు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సర్వేలన్నీ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు అంచనా వేశాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు కౌంట్ డౌన్ మొదలైందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజు ఉదయ్‌భాస్కరరెడ్డి, రాజు విక్రంనారాయణరెడ్డి, చేజర్ల వెంకటరమణ, తెడ్డు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఏఏ చట్టం అమలును నిలిపివేయాలి

అద్దంకిటౌన్, మార్చి 15: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) అమలుచేసే విధానాన్ని నిలుపుదల చేయాలని సీపీఎం ప్రకాశం జిల్లా నాయకుడు జీవీ కొండారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీఏఏ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అద్దంకి పట్టణంలో ముస్లింలు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక భవాని సెంటర్ నుంచి బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ 2019లో చట్టం తీసుకువచ్చినప్పుడు దేశవ్యాప్తంగా దీనిని వ్యతిరేకంగా ముస్లింలు, మైనార్టీ వర్గాలు ఆందోళన ఫలితంగా చట్టాన్ని అమలు చేయకుండా నిలుపుదల చేశారని చెప్పారు. మరలా ఇప్పుడు ఎన్నికలకుముందు సీఏఏ చట్టాన్ని అమలు చేయాలని ప్రకటించడం బీజేపీ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సీఏఏ చట్టాన్ని అమలు చేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు బాజి, కరీమ్, రసూల్, సీపీఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు అంకం కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో కేంద్ర బలగాలు కవాతు

చినగంజాం, మార్చి 15: మండలంలోని చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర బలగాలు శుక్రవారం కవాతు నిర్వహించారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చినగంజాం, రైల్వేస్టేషన్ రోడ్డు, సోపిరాల తదితర ప్రాంతాల్లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసుస్టేషన్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన ఆదర్శ విద్యార్థులు

ఇంకొల్లు, మార్చి 15: ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్‌లో ప్రతిభ కనబరిచిన పది మంది ఆదర్శ శ్రీసాయిరాం విద్యార్థులను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ అభినందించినట్లు ఆ పాఠశాలల డైరెక్టరు తోటకూర విజయభాస్కర్ తెలిపారు. రసజ్ఞ, హేమఆనంది, హరిచందన, జాహ్నవి, రాఘవేంద్ర, మేఘన, రామ్‌వర్ధన్, భగరథనాయక్ మంచి మార్కులు సాధించి సైనిక పోటీ పరీక్షకు అర్హత పొందినట్లు తెలిపారు.

ఇంకొల్లులో కాగడాల ప్రదర్శన

ఇంకొల్లు, మార్చి 15: నరేంద్రమోదీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కిసాన్‌మోర్చా పిలుపు మేరకు ఇంకొల్లులో శుక్రవారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఢిల్లీ ఉద్యమం ఏడాది పాటు జరిగి హామీలను సాధించుకున్నప్పటికీ నేటికి రైతాంగానికి ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని రైతుసంఘం జిల్లా నాయకుడు కందిమళ్ల రామకోటేశ్వరరావు పేర్కొన్నారు. గ్రామ ప్రధానవీధుల్లో కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఆదయ్య, బాచిన కోటేశ్వరరావు, నాగండ్ల వెంకట్రావు, హనుమంతరావు, భానుప్రసాద్, రంగారావు, గంగయ్య, లింఖన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

కారంచేడు(పర్చూరు), మార్చి 16: కారంచేడు మండలంలో విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఏకకాలంలో 14 గ్రామాల్లో 2940 సర్వీసులను తనిఖీలు చేశారు. అదనపు లోడుతో విద్యుత్‌ను వినియోగించుకుంటున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఈఈ చీరాల వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం వంద కేసులు నమోదు చేసి రూ.ఆరు లక్షల 86వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈతనిఖీల్లో కె.జాన్ థామస్, జె.శ్రీనివాసులు, టి.శ్రీనివాసరావు, ఎన్.రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయకపోతే సహించేది లేదు!

- అధికారులపై డీపీవో రవికుమార్ ఆగ్రహం



డీపీవోకు సమస్యలు విన్నవించుకుంటున్న పంచాయతీ కార్మికులు

ఇంకొల్లు, మార్చి 15: అధికారులు బాధ్యతగా పనిచేయకపోతే సహించేదిలేదని డీపీవో రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఇంకొల్లు వచ్చిన ఆయనకు పంచాయతీ పారిశుధ్య కార్మికులు తమకు సక్రమంగా జీతాలు అందడంలేదని విన్నవించుకున్నారు. పెంచిన జీతాలు ఇవ్వకపోగా, నెలవారీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే పెరిగిన జీతాలు చెల్లించాలని ఈవో నాగయ్యను ఆదేశించారు. ఈసందర్భంగా డీపీవో రవికుమార్ మాట్లాడుతూ ఇంకొల్లు మేజరు పంచాయతీలో అసలేం జరుగుతోందని ప్రశ్నించారు. మేజరు పంచాయతీలో నిధుల కొరత ఏమిటి..బాధ్యతగా పని చేయకపోతే సహించేది లేదన్నారు. రూ.3 కోట్లు పన్నుల రూపంలో ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ.6 లక్షలు వసూలైనట్లు చూపించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఇంటి పన్నులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈవోఆర్డీని ఆదేశించారు

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ఇంకొల్లు, మార్చి 15: ఇంకొల్లు పంచాయితీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై శుక్రవారం బాపట్ల జిల్లా డీపీవో రవికుమార్ విచారణ చేపట్టారు. గత రెండేళ్లలో సర్పంచ్ ఏజర్ల ప్రసన్న, అధికారులు సుమారు రూ.4 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని కొంతమంది పంచాయతీ మెంబర్లు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో అప్పటి కార్యదర్శి మోహనబాబు సస్పెండు కాగా, సర్పంచ్ ప్రసన్నకు చెక్‌పవర్ రద్దు చేశారు. సర్పంచ్ ప్రసన్న చెక్‌పవర్ పునరుద్ధరించాలని జిల్లా అధికారులకు విన్నవించుకున్నారు. ఈమేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు రవికుమార్ ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బాధ్యులైన అధికారులను, పంచాయితీ మెంబర్లను విచారించారు. పూర్తిస్థాయిలో నివేదిక అందజేయాలని ఈఓఆర్డీ శ్రీనివాసరావును ఆదేశించారు. లిఖితపూర్వకంగా పంచాయతీ మెంబర్లచే జరిగిన విషయాలను స్వీకరించారు.

పూర్తి వివరాలు సేకరించి నివేదికను పై అధికారులకు అందజేస్తామని డీపీవో రవికుమార్ చెప్పారు. కొంత మంది అధికారులు, సర్పంచ్ ఈ విచారణకు హాజరుకాలేదు. డీఎల్‌పీవో హనుమంతరావు, వెంకటేశ్వరరావు విచారణలో పాల్గొన్నారు.

రొంపేరులో యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు



రొంపేరులో అక్రమంగా ఎక్స్‌కవేటర్‌తో తవ్వి ట్రాక్టర్లకు నింపుతున్న మట్టి

చీరాల, మార్చి 15: చీరాల నియోజకవర్గ పరిధిలో రొంపేరులో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఒకరు అనుమతి పొందితే, దాన్ని సాకుగా చూపి ఎక్స్‌కవేటర్లతో వందల సంఖ్యలో గత రెండు రోజుల నుంచి మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తుండగా, శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీన్ని డ్రైనేజీ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. రొంపేరు అక్రమ తవ్వకాలతో వరదల సమయంలో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. స్వలాభం కోసం సహజవనరులకు గండి కొట్టటం పట్ల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

రొంపేరు పరివాహక ప్రాంతంలో వేటపాలెం మండలం దేశాయిపేట సమీపంలో రొంపేరులో ఓ వ్యక్తికి 300 క్యూబిక్ మీటర్లు మట్టి తవ్వుకునేందుకు డ్రైనేజీ వారు అనుమతి ఇచ్చారు. దీన్ని సాకుగా చూపి ఏకంగా ఎక్స్‌కవేటర్లతో తవ్వకాలు సాగిస్తూ సుమారు 40, 50 ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. విషయం పోలీసుల దృష్టికి వెళ్లటంతో వారు అక్రమ తవ్వకాలు సాగుతున్న ప్రదేశానికి వెళ్లటంతో అందరూ పారిపోయారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాకు అధికారపార్టీ అండ ఉండటమే కారణమని ప్రజలు విమర్శిస్తున్నారు.

సహజ వనరులను నష్టపరుచుకోవటం, దోచుకోవటం అనేది వారి గొయ్యి వారే తవ్వుకున్నట్లుగా ఉందని డ్రైనేజీ ఈఈ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఓ వ్యక్తికి నిబంధనలకు లోబడి 300 క్యూబిక్ మీటర్లు తవ్వుకుని, రవాణా చేసుకునేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అయితే, కొందరు ఏకంగా ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తవ్వి భారీ సంఖ్యలో ట్రాక్టర్లలో నింపి తరలిస్తున్నారని సమాచారం వచ్చింది. ఎన్నికల విధుల్లో ఉండటంతో సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయామన్నారు. పోలీసులు వెళ్లే సరికి అక్రమార్కులు పారిపోయారని చెప్పారు. శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తామన్నారు. భవిష్యత్‌లో ఇక ఎవరికి అనుమతులు ఇవ్వమన్నారు. సహజవనరులను నష్టపరిస్తే భవిష్యత్‌లో వచ్చే ముప్పును ఎవరూ ఆపలేరని మురళీకృష్ణ పేర్కొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

పర్చూరు, మార్చి 16: త్వరలో జరగనున్న ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.రవీందర్ అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో నియమితులైన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఏటీ కమిటీల శిక్షణ కార్యక్రమం రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఎన్నికల ప్రక్రియ, వివిధ రకాల యాప్‌ల గురించి వివరించారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్‌లు సీహెచ్ సుబ్బయ్య, మెహర్‌బాబు, ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మిరపకాయలు అపహరణ


సంతమాగులూరు, మార్చి 15: మండలంలోని ఏల్చూరు గ్రామంలోని చెక్కుల వాగు రోడ్డులో ఆరబెట్టిన 15 క్వింటాళ్ల మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి అపహరించారని రైతు వల్లెం వెంకట్రావు తెలిపారు. 1.50 ఎకరిత పొలాన్ని కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేసినట్టు చెప్పారు. రెండు కోతల్లో వచ్చిన 15క్వింటాళ్ల తేజ రకం మిర్చిని కల్లంలో ఆరబెట్టినట్టు తెలిపారు. రాత్రి 11 గంటల వరకు కాపలాఉండి తరువాత ఇంటికి వెళ్లానన్నారు.. తెల్లవారు జామున పొలం వద్దకు వెళ్లగా 15క్వింటాళ్ల మిర్చి చోరీ చేశారని బాధితుడు వాపోయాడు. 15 కింటాల మిర్చి కోయడానికి కూలీలకు రూ.50 వేల ఖర్చయిందని చెప్పారు. ప్రస్తు మార్కెట్ రేటు ప్రకారం పోయిన 15 క్వింటాళ్ల మిర్చి విలువ రూ.రెండున్నర లక్షల దాకా ఉంటుందని తెలిపారు. ఇందుకుసంబంధించి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు రైతు వల్లం వెంకట్రావు తెలిపారు.

ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం

చినగంజాం, మార్చి 15: ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యం అందిస్తున్నట్టు పల్లెపాలెం సర్పంచ్ సైకం మణి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దపల్లెపాలెం సచివాలయం వద్ద శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు.

చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.విజయభాస్కరరావు, పి.సాయిశ్రీచరణ్, డాక్టర్ టి.సుందర్ 305 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈవోపీఆర్డీ ఎన్.వేణుగోపాలకృష్ణమూర్తి కళ్లజోళ్లు, మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.సుధాకర్, బేబి, చిరంజీవి, ఉల్దారాణి, పొదిలి రాఘవ, గ్రామ కార్యదర్శి కె.నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు వచ్చి తప్పిపోయిన వృద్ధుడు



తప్పిపోయిన రమణయ్య

మేదరమెట్ల, మార్చి 15: వైసీపీ నిర్వహించిన సిద్ధం సభకు తమ తండ్రి వచ్చి తిరిగిరాలేదని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఈనెల 10న కొరిశపాడు మండలం పి.గుడిపాడు వద్ద సిద్ధం సభకు నెల్లూరు జిల్లా కావలికి చెందిన పాముంచి రమణయ్య (75) వచ్చినట్టు తెలిపారు. అప్పటినుంచి తమ తండ్రి కనిపించడం లేదని ఆమె కుమార్తెలు నలుగురు సిద్ధం సభ జరిగిన ప్రదేశం వద్దకు శుక్రవారం వచ్చారు. ఇప్పటికే కావలి పోలీస్‌స్టేషన్‌లో తమ తండ్రి తప్పిపోయినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.